


# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

గురువారం 27- 03 - 2025

4 పేజీలు




## నిడదవోలు ఎర్రకాలువ ముంపు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదలకు లైన్ క్లియర్

త్వరలోనే సంబంధిత రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ మంత్రి కందుల దుర్గేష్

కలెక్టర్ల సదస్సులో ఆర్థికశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సీఎం చంద్రబాబునాయుడు: మంత్రి దుర్గేష్

కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దుర్గేష్

ఇప్పటికే రెండు మూడు పర్యాయాలు కేబినెట్ దృష్టికి ఇన్ ఫుట్ సబ్సిడీ సమస్యను తీసుకువచ్చిన మంత్రి దుర్గేష్



ఎట్టకేలకు నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదల చేసే దిశగా అడుగులు

విజయవాడ మార్చి 26 మనం ప్రతినిధి నిడదవోలు ఎర్రకాలువ ముంపు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదలకు లైన్ క్లియర్ అయిందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం వెలగపూడి సెక్రటేరియట్ 5వ బ్లాక్ లో రెండవ రోజు జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో భాగంగా సంబంధిత సమస్యను మంత్రి కందుల దుర్గేష్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ అధికారులను పిలిచి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే రెండు మూడు పర్యాయాలు మంత్రి దుర్గేష్ కేబినెట్ దృష్టికి ఇన్ ఫుట్ సబ్సిడీ అంశం తీసుకెళ్లగా సీఎం సుముఖత వ్యక్తం చేశారని, వివిధ కారణాల వల్ల ఆర్థిక శాఖలో సంబంధిత ఫైల్ క్లియరెన్స్ కు జాప్యం జరిగిందన్నారు. అయినప్పటికీ నేడు కలెక్టర్ల సదస్సులో సంబంధిత అంశాన్ని మంత్రి కందుల దుర్గేష్ మరోసారి ఈ అంశం ప్రస్తావించగా సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే సమస్యకు చెక్ పెట్టారని తెలిపారు. 2024 జులై నెలలో సంభవించిన భారీ వర్షాలు, విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇప్పటికే ఇన్ ఫుట్ సబ్సిడీ ప్రకటన చేశామని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమరావతి రాష్ట్ర సచివాలయంలో 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం

పాల్గొన్న పశ్చిమ కలెక్టర్, ఎస్ పీ



భీమవరం: మార్చి 25, మనం బ్యూరో :అమరావతి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం మంగళవారం ఉదయం ప్రారంభమైంది. ఈసమావేశంలో రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, డిజిపి హరీశ్ కుమార్ గుప్తా, వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎస్పీ ఏ ఎన్ అస్మి పాల్గొన్నారు.

## అనలిస్ట్ గ్రేడ్ 2 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు





రాజమండ్రి మార్చ్ 26 మనం ప్రతినిధి ఏపీపీఎస్సీ వారీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు చెందిన అనలిస్ట్ గ్రేడ్ - 2 పరీక్షలకు 196 మంది హాజరైనట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు తెలియ చేశారు. బుధవారం స్థానిక లూథర్గిరి లోనీ ఐయాన్ డిజిటల్ కళాశాలలో అనలిస్ట్ గ్రేడ్ - 2 పరీక్షల నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి చిన్న రాముడు మాట్లాడుతూ, వేసవి దృష్ట్యా పరీక్షా కేంద్రాలలో తగిన త్రాగునీటి సరఫరా, మెడికల్ క్యాంపు నిర్వహణ వ్యవస్థ పై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. ద్య శిబిరాలు, తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఈ ఒక్క కేంద్రంలో ఏపీపీఎస్సీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం ఏపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనలిస్ట్ గ్రేడ్ 2 పోస్టు కోసం జిల్లా కేంద్రం నుంచి 433 మంది దరఖాస్తు చేసుకోగా ఈరోజు 196 మంది హజరైనట్లు తెలిపారు.



## ఎరువుగా గుర్రపుడెక్క ఆకు ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సహం

### 612 హెక్టార్లలో కొత్తగా ఉద్యాన పంటల సాగు

### కలెక్టర్స్ సదస్సులో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

విజయవాడ మార్చ్ 26 మనం ప్రతినిధి సాగు నీటి కాలవల్లో విస్తారంగా పెరిగే గుర్రపుడెక్క ఆకును ఎరువుగా మార్చి సద్వినియోగం చేసుకునే దిశగా కృషి చేస్తున్నామని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ దిశగా ముందుకొచ్చే సంస్థలకు ప్రోత్సహించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. కలెక్టర్ల సదస్సులో నాగరాణి జిల్లా ప్రగతి గురించి వివరించారు. పశ్చి మ గోదావరి జిల్లాలో సాగునీటి కాలువల్లో గుర్రపుడెక్క ఆకు విపరీతంగా పెరుగుతుందని, ఇది సాగునీటి ప్రవాహానికి కూడా ఇబ్బందికరంగా ఉంటుందని, అయితే ఈ గుర్రపు డెక్క ఆకును ఎరువుగా మార్చే దాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా అటు గుర్రపు డెక్క ఆకు సమస్యను పరిష్కరించుకునే అవకాశాలపైన కూడా తాము పనిచేస్తున్నామని వివరించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో తలసరి ఆదాయం రూ. 3.50లక్షలు సాధించాలన్నది తమ లక్ష్యమన్నారు. జిల్లాలో ఆక్వారంగంలో గణనీయమైన ప్రగతి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలో చేపలు, రొయ్యల సాగు 1.33 లక్షల ఎకరాల నుంచి 1.50లక్షల ఎకరాలకు పెంచే దిశగా పనిచేస్తున్నామన్నారు. జిల్లాలో పశువైద్యశాలల భవనాలు చాలా వరకు శిథిలావస్థలో ఉన్నాయని వాటిని వెంటనే మరమ్మతులు చేయడం, కొత్తవి నిర్మించడానికి సహకారం కావాలని కోరారు.

# రాష్ట్రాభివృద్ధికి పర్యాటకం ఒక గేమ్ ఛేంజర్





- ఇందులో 20 శాతం వృద్ధిరేటు సాధించాలి
- రాజమండ్రిలో 5 వేల గదులు లభ్యత ఉండేలా హెూటళ్ల నిర్మాణం చేపట్టాలి
- పామాయిల్ రంగంలో దేశంలో ఏపీనే నెంబర్ వన్
- ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి
- గోదావరి పుష్కరాలకు సన్నాహక చర్యలు చేపట్టండి
- ప్రత్యేకాధికారులుగా వీరపాండ్యన్, విజయరామరాజు
- అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం
- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి 23 నిముషాల పాటు జిల్లా ప్రగతి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక పై ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది

విజయవాడ మార్చ్ 26 మనం ప్రతినిధి రాష్ట్రాభివృద్ధికి పర్యాటక రంగం గేమ్ ఛేంజర్ కాబోతోందని, అన్ని జిల్లాల కలెక్టర్లు తమ జిల్లాల్లో పర్యాటకాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతివ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన గోదావరి జిల్లాలపై కలెక్టర్లు ఇచ్చిన ప్రజంటేషన్‌లపైన స్పందిస్తూ మాట్లాడారు. పర్యాటక రంగం వృద్ధి రేటు పెంపొందించుకోవడానికి గ్రోత్ ఇంజిన్‌లా పనిచేస్తుందని, అధికారులు ఈ రంగంలో ఏపీ అవకాశాలను అందిపుచ్చుకునేలా పనిచేయాలన్నారు. కనీసం ఈ రంగంలో 20 శాతం వృద్ధి సాధించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేకత ఉందని, అక్కడ సుందర ప్రదేశాలు, ఆలయాలు సందర్శించేలా దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేలా జిల్లాలో ప్రణాళికలు రూపొందించి పనిచేయాలన్నారు. పర్యాటకులు రావడమే కాదు, వారికి తగిన సదుపాయాలు కూడా అక్కడ కల్పించాలన్నారు. రాజమండ్రిలో 5వేల గదులు లభ్యత కలిగేలా హెూటళ్ల నిర్మాణానికి కృషి చేయాలన్నారు. కేవలం రాజమండ్రి మాత్రమే కాకుండా విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, అమరావతి, అనంతపురంలో ఒక్కో ప్రాంతంలో 5వేల గదులు లభ్యత ఉండేలా హెూటళ్ల నిర్మాణానికి కలెక్టర్లు ప్రోత్సాహం అందించాలన్నారు.

### గోదావరి పుష్కరాలకు సన్నాహాలు

గోదావరి పుష్కరాలకు సన్నాహక చర్యలు మొదలు పెట్టాలని సీఎం అధికారులకు ఆదేశించారు. దీనికోసం వెంటనే ఇద్దరు ప్రత్యేకాధికారులను నియమిస్తున్నామన్నారు. ఐఏస్ అధికారులు వీరపాండ్యన్‌ను ప్రత్యేకాధికారిగా, విజయరామరాజును అధనపు అధికారిగా నియమిస్తున్న సీఎం తెలిపారు.

### పామాయిల్ సాగులో ప్రగతి సాధించాలి

దేశంలో పామాయిల్ సాగులో మన రాష్ట్రం దేశంలోనే నెంబర్ ఒన్‌గా ఉందన్నారు. దేశంలో 60 శాతం పామాయిల్ సాగు మన రాష్ట్రంలోనే జరుగుతోందన్నారు. మరింత ఎక్కువగా రైతులు పామాయిల్ సాగువైపు ప్రోత్సహించాలన్నారు. జాతీయ రహదారుల వెంబడి కూడా ఖాళీ స్థలల్లో పామాయిల్ చెట్లు పెంచే అవకాశాలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో పరిశీలించాలన్నారు. తద్వారా రహదారులవెంబడి పచ్చదనం పెంచడమే కాకుండా రహదారులు శోభాయమానంగా కనిపిస్తాయన్నారు.

### కడియం నర్సరీలో నరేగా పనులు

కడియం నర్సరీలో నరేగా పథకం కింద పనులు చేయాలని దీనికి సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం కోరారు. ఆక్వారంగం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆక్వా వ్యర్థాలు వృథాగా పోకుండా వాటి ద్వారా ప్రొటీన్ ఉత్పత్తులు తయారచేసే పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు.

### డెల్టాలో మూడు పంటలు

కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాల్లో రైతులు మూడు పంటలు సాగు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దానికున్న సాధ్యసాధ్యాలను అంచనా వేసి రైతులు మూడు పంటలు పండించేలా ప్రోత్సహించాలన్నారు. వరి తర్వాత రెండు డ్రై క్రాప్స్ పండిచడానికి వీలు కల్పించాలన్నారు.

### గోదావరి జిల్లాలు పురోగమించాలి

గోదావరి జిల్లాలు పురోగమిస్తూ ప్రగతిపథంలో ముందుకెళ్లాలని, ఆ దిశగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కోనసీమ జిల్లా తలసరి ఆదాయం తక్కువగా ఉందని కారణాలు ఏంటీ అనేది అధికారులు విశ్లేషించుకోవాలన్నారు. కోనసీమ జిల్లాలు పురోగతిలో ముందుండేవి ఇప్పుడు కాస్తంత వెనుకబడుతున్నాయని, ఇది మంచిది కాదని ఈ జిల్లాల అధికారులు వెంటనే దీనిపై దృష్టి సారించాలన్నారు. మెట్ట ప్రాంతమైన ఏలూరు తలసరి ఆదాయంలో ముందుంటే సారవంతమైన భూములున్న కోనసీమ జిల్లా వెనుకబడిపోవడం సరికాదని దీనిపైన అధికారులు కృషి చేయాలన్నారు. తమ తమ జిల్లాల్లో వృద్ధి రేటు పెంపొందించుకునే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

## జగ్గంపేట పోలీస్ వారి మజ్జిగ, మంచినీళ్లు చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.

### ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రాణాలను కాపాడుకోండి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



జగ్గంపేట మార్చి 26: మనంన్యూస్. జగ్గంపేట కూడలిలో గల పోలీస్ స్టేషన్ పక్కన జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేసవి కాలం మొత్తం బాటసారులకు, ప్రయాణికులకు మజ్జిగ, చల్లని మంచినీళ్లు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ను జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్, ఎస్సైలు రఘునాథరావు, శివ నాగబాబు, సతీష్ మంచి కార్యక్రమం తీసుకున్నారని వేసవికాలంలో ఎండ వేడిని తట్టుకోవడానికి ప్రతి ఒక్కరికి మజ్జిగ మంచినీళ్లు పంపిణీ చేసేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు వారందరినీ కూడా అభినందిస్తున్నానని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిల్ పై ప్రయాణం చేయరాదని, రోడ్డు దాటేటప్పుడు కంపల్సరీ వాహనాలను చూచుకుని దాటాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ముఖ్యంగా హైవేపై వాహనాలు నిలుపుదల చేయకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని, అతివేగం గా ప్రయాణం చేయవద్దని మీ ప్రాణాలు కాపాడుకుని మీ కుటుంబంతో సంతోషంగా జీవించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాంద్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, పైడిపాల సూరిబాబు, మండపాక అప్పన్న దొర, తొట్టిపూడి నాగేశ్వరరావు, దేగల సత్తిబాబు, నంద చిరంజీవి, చందక శంకర్, గుమ్మల్ల అనంత లక్ష్మి, అధిక సంఖ్యలో నాయకులు, పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మాధవరావుకు ఆంధ్ర యూనివర్సిటీ పీహెచ్డీ ప్రధానం



భీమవరం మార్చి 26 మనం న్యూస్ :ఎస్.ఆర్.కే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సింగూరు మాధవరావు ఆంధ్ర యూనివర్సిటీ నుండి మెకానికల్ ఇంజనీరింగ్ లో పిహెచ్డి పొందారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణంరాజు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం తరుపున వైస్ ప్రెసిడెంట్ ఎస్వి రంగరాజు డాక్టర్ మాధవరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వివిఎస్ కేశవరావు పర్యవేక్షణలో తాను" ఎక్స్పరిమెంటల్ ఇన్వెస్టిగేషన్ ఆన్ మెకానికల్ అండ్ మెషనబులిటీ బిహేవియర్ ఆఫ్ అల్యూమినియం హైబ్రిడ్ మెటల్ మెట్రిక్స్ కాంపోజిట్"అనే అంశంపై తాను చేసిన పరిశోధనకు యూనివర్సిటీ పీహెచ్డీ ప్రధానం చేసింది అన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ కే సురేష్ బాబు మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ లో వస్తున్న పరిశోధనలు యంత్రాలు మరింత సమర్థవంతంగా పనిచేయటానికి వాటి జీవన ప్రమాణం పెంచడానికి ఎంతగానో ద్వాదపడతాయన్నారు. మంచి పరిశోధనలు చేసిన డాక్టర్ మాధవరావును అభినందించారు.

## గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వ పాలన..

### ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం మార్చి 26 మనం న్యూస్ : గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వ పాలన అందిస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం కోమటితిప్ప నార్త్ గ్రామంలో సుమారు రూ 40 లక్షలతో వెంకటతిప్ప హాబీటేషన్ లోని పిఆర్ రోడ్ నుండి కె ఆంజనేయులు ఇంటి వరకు (వయా) యంపిఈయస్ స్కూల్ వరకు సిసి రోడ్డుకు ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం రవాణా, మౌలిక సదుపాయాల కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ కార్మికులకు పనిముట్లు కల్పించండి సీఐటీయూ నాయకుడు.కేచిన్న.



గొల్లప్రోలు మార్చి26 మనం న్యూస్. గొల్లప్రోలు నగర పంచాయతీ పారిశుధ్యం కార్మికులకు పనిముట్లు కల్పించాలని బుధవారం సిఐటియు జిల్లా నాయకుడు కే చిన్న ఆధ్వర్యంలోగొల్లప్రోలునగరపంచాయతీ పారిశుధ్యం కార్మికులు నగర పంచాయతీ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియుజిల్లాకార్మికనాయకుడుకేచిన్న ఇలా ప్రసంగించారు. గొల్లప్రోలు నగర పంచాయతీలో పారిశుధ్యం కార్మికుల కింద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సక్రమంగా పనిచేసేందుకు పనిముట్లు అందజేయాలని అలాగే ప్రతి ఒక్క కార్మికుడికి యూనిఫారం బ్లౌజులు బూట్లు నూనె సబ్బులు ఇనుప చక్రాల బళ్ళు చీపుళ్ళు మున్సిపల్ యాక్ట్ ప్రకారంఅందేవాళ్ళనిగతకమిషనర్ కి వినతిపత్రంఅందజేసిన్నట్లుగాసిఐటియు జిల్లాకార్మిక నాయకుడ కేచిన్న తెలియప పరిచారు.అలాగేనగర పంచాయతీ కార్మికుడుబంగారురాము స్వర్గస్తులు అవ్వగా ప్రభుత్వం తన కుటుంబాన్ని అందజేయవలసిన నగదు రాలేదన్నారు అలాగే కోవిడ్ సమయంలోపని చేసిన 8 మంది కి ఇప్పటివరకు వేతనాలు చెల్లించ లేదన్నారు ప్రభుత్వం వెంటనే కార్మికుల వేతనాలను చెల్లించాలని కే చిన్న డిమాండ్ చేశారు ఇటీవల పర్మినెంట్ కార్మికుడు నీలాపు బొడ్డయ్య పని దినాల్లో ప్రాణాలు కోల్పోయాడు ఆ కుటుంబంలో ఒకరికిఉద్యోగం కల్పించాల ని సిఐటియు జిల్లా నాయకుడుకెచిన్న శాఖాపరమైన ప్రభుత్వ యంత్రాంగాన్ని కోరారు..

## బోండా ఉమా చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ



విజయవాడ, మార్చి 26 (మనం ప్రతినిధి )సింగ్ నగర్ సెంట్రల్ ఎమ్మెల్యే కార్యాలయంలో , సెంట్రల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, పోలిట్ బ్యూరో సభ్యుడు, బోండా ఉమా చేతుల మీదుగా 58వ డివిజన్ లో, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులనుఒక లక్షా తొంభై యెనిమిది వేల మూడు వందల పది రూపాయల చెక్కులను, సంధ్యారాణి, లీలా, పఠాన్ సుమియా, ఎం డి వహీద్, ఈశ్వరి అందచేయడం జరిగింది. బోండా ఉమా మాట్లాడుతు సెంట్రల్ నియోజక వర్గంలో ఉన్న పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులలో ఉన్నా పేద ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని వారు హాస్పిటల్ లో ఖర్చు పెట్టిన డబ్బులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారికి చెక్కులను ఇవ్వటం జరుగుతుంది. అలాగే మనది మంచి ప్రభుత్వం, మన ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తామని, మంచి చేసే ప్రభుత్వానికి, అండగా ఉండాలని ఏసమస్య వచ్చినా నాదగ్గరకు వస్తే పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఆలా తారకరామారావు, ఇంఛార్జి పిరియా సోమేశ్వరరావు, బి సి సెల్ నాయకుడు అమర్ నాథ్ గౌడ్, టీడిపి సీనియర్ నాయకుడు నలమాటి కామేశ్వరరావు, పాల్గోన్నారు.

# మార్నింగ్ బెల్స్ తెలుగు పక్ష పత్రిక ఆవిష్కరణ



గాంధీనగర్ మార్చ్ 26 మనం న్యూస్:తెలుగు పక్ష పత్రిక మార్నింగ్ బెల్స్ (ది సౌండ్ ఆఫ్ ట్రూత్) కోస్తాంధ్ర ఆవిష్కరణ బుధవారం ఉదయం బుక్ ఫెస్టివల్ సొసైటీ భవనంలో జరిగింది. 2014 వత్సరంలో కడపలో ఆవిష్కరించబడిప్రతి 15 రోజులకొకసారి పుస్తకాన్ని విడుదల చేస్తూ వస్తున్నారు ప్రిన్స్ జడ్ ఎ వంజ. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ వేముల హాజరత్తయ్యగుప్త మార్చి నెల రెండవ పక్ష పత్రికను ఆవిష్కరించారు. సభాధ్యక్షునిగా జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ వార్త సేకరణ, ఆ వార్త ముద్రణ అనంతరం ఆ వార్త పాఠకుల హృదయానికి హత్తుకునేలా ఉండే మూడు ప్రక్రియలలో ఉంటుందని, సమాజ హితమే పత్రిక అభిమతమని, ఎన్నో పత్రికలు ఆవిర్భవించి కనుమరుగవటం చూస్తున్నామని, పదేళ్లకు పైగా పక్షపత్రికను నిర్వహిస్తూ విజయవాడ కేంద్రంగా ఇచ్చట మరొక ముద్రణ ప్రారంభించటం హర్షదాయకమని అంటూ సమాజానికి దిక్సూచిలా మార్నింగ్ బెల్స్ పత్రిక కాంతుల కాంతులీనాలని ప్రిన్స్ ను ప్రశంసిస్తూ ప్రసంగించారు. హాజరత్తయ్య గుప్తా పత్రికను ఆవిష్కరించి ఎటువంటి పక్షపాత వైఖరి లేకుండా, రాకుండా అన్ని వర్గాలకు అతీతంగా, సమాజ శ్రేయస్సే ధ్యేయంగా సాహిత్యానికి ప్రాధాన్యతనిస్తూ, నిజాన్ని నిర్భయంగా చెబుతూ అందరి అభిమానానికి చేరువగా ముందుకు సాగాలన్నారు. ఆత్మీయ అతిథిగా రచయిత, కవి డాక్టర్ ఎం ప్రభాకర్ మాట్లాడుతూ సమాజాన్ని ఆలోచింప చేసేది పత్రిక అని, ఎన్నో ఉద్యమాలకు, విప్లవాలకు పత్రికలు ఊపిరి పోసాయని, సమాజంలో ఉండేటువంటి రుగ్మతలను వార్తల రూపంలో ప్రజల ముందుకు తెచ్చేవి పత్రికలేనని, మార్నింగ్ బెల్స్ పత్రిక అమరావతి కేంద్రంగా మరో ముద్రణను ప్రారంభించడం శ్లాఘించదగిన విషయమన్నారు. జాతీయ వార్తలతో పత్రిక వెలుగొందాలని అన్నారు. ఆత్మీయ అతిథిగా లయన్ దామర్ల శ్రీ శాంతి మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో లైన్స్ క్లబ్ చేస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలకు పత్రికల తోడ్పాటు, సహకారం గణనీయమైనదని పత్రికల సూచనలను విమర్శలుగా తీసుకోకుండా సద్విమర్శలుగా తీసుకుని ముందుకు అడుగు వేస్తే సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవచ్చని అన్నారు. విజయవాడలో ఆవిష్కరణ కాబడిన కొత్త పత్రిక ఉన్నతంగా ఎదగాలని కోరుతూ ప్రసంగించారు. పత్రిక అధిపతి ప్రిన్స్ వేదికపై అతిథులకు జ్ఞాపకలందించిదుశ్శాలువలతో గౌరవించారు. సభ నిర్వహణ అమ్ముల ఎస్ ప్రసాద్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ ఒక మార్గం





రావులపాలెం ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే సత్యానందరావు.రావులపాలెం మార్చి 26 మనం న్యూస్. ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం సుగమం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ తక్షణమే ప్రజల సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గంలో ప్రజలకు అనేక సమస్యలు తలెత్తాయని దీంతో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని నియోజకవర్గాలలో ప్రజాదర్బార్ కార్యక్రమాలను నిర్వహించి ప్రజల సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. బుధవారం జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో 75 వినతులు వచ్చినట్లు తెలియజేశారు. భూ సమస్యలు ఉన్నాయని వీటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. తమ పరిధిలో పరిష్కారం కానీ పెద్ద పెద్ద సమస్యలను ఆర్డిఓ, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి భూ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ సత్యానందరావు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, జక్కంపూడి వెంకటస్వామి, సాధనల శ్రీను, పడాల కొండారెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తే అధినేత ఇదీ తెలుగుదేశం పార్టీ నినాదం

- ఆ మాటను ఆచరణలో పెట్టేందుకు సత్వర కృషి.
- కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గంలో ప్రతి బుధవారం కార్యకర్తలతో సమావేశం
- ఎమ్మెల్యే సత్యానందరావు.





రావులపాలెం మార్చి 26 మనం న్యూస్. కార్యకర్తే అధినేత అనేది తెలుగుదేశం పార్టీ నినాదం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఆకుల రామకృష్ణ, కేవీ సత్యనారాయణ రెడ్డి లతో కలిసి పార్టీ కుటుంబ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఇచ్చిన మాట మేరకు కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని ఆచరణలో పెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగానే ప్రతి బుధవారం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ మేరకు పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ఈ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు గుర్తుచేశారు. కార్యకర్తే అధినేత అనే మాటలను తెలుగుదేశం పార్టీ ఆచరణలో పెడుతోందని ఇకపై ప్రతి కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంచలన నిర్ణయం తీసుకున్నారన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమని దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత నిర్మాణం తెలుగుదేశానికి ఉందని అన్నారు. ఇటీవల కోటి సభ్యత్వాలతో చరిత్ర సృష్టించి అతిపెద్ద కుటుంబంగా మారిన నేపథ్యంలో కార్యకర్తే అధినేత అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారని ఈ మేరకు అన్ని నియోజకవర్గాల్లో ప్రతి బుధవారం ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జ్ లు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారికి అండగా నిలుస్తామని సమస్యలు పరిష్కరించాలని పార్టీ నాయకులు, శ్రేణులకు ఆదేశాలు జారీ చేశారని వివరించారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లతో పాటు బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ ఫీల్డ్ వర్క్, శంఖారావం ఫీల్డ్ వర్క్, ఓటర్ వెరిఫికేషన్, పార్టీ యాప్స్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలను మరోసారి అభినందించారు.పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల ప్రకారం అన్ని నియోజకవర్గాల్లో ఇన్‌చార్జ్‌లు, ఎమ్మెల్యేలు ప్రతి బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి ప్రజాదర్బార్ లో వినతులు స్వీకరిస్తామని తెలిపారు. మధ్యాహ్నం నుంచి నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తల సమావేశం నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. ప్రతీ కార్యకర్తను అన్ని విధాలా ఆదుకునేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# వైభవంగా శ్రీ దేశాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం





పాలకొల్లు, మార్చి 26,మనం ప్రతినిధి :పాలకొల్లు మండలం సగం చెరువు గ్రామంలో మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా శ్రీ దేశాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం గ్రామస్తుల సహకారంతో ఆలయ కమిటీ ప్రతి నిధులు నిర్వహించారు. గరగల నృత్యాలు, బుట్ట బొమ్మలు కోర గేదె,లు, తీన్మార్లు డిజెలతో యువత ఉత్సాహంగా గడిపారు.బుధవారం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి గుడికి పంపించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగ , ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న గ్రామస్తులు మరియు వారి బంధువులు, గ్రామానికి చెందిన ఆడపడుచులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎక్కడెక్కడో నివసిస్తున్న వీరంతా ఒక్కసారి ఈ అమ్మవారి సంబరం సందర్భంగా కలిసి ఒకరినొకరు పలకరించుకొని బాగోగులు తెలుసుకొని ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. ఏప్రిల్ 17వ తేదీన భారీ అన్న సమారాధన అమ్మవారి ఆలయం వద్ద నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలియజేశారు.

## ఏఐ శక్తితో శాంసంగ్ గెలాక్సీ ఎ26 5జీ




గాంధీనగర్ మార్చ్ 26 మనం న్యూస్: భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, ఏఐ శక్తితో కూడిన అత్యంత సరసమైన స్మార్ట్ ఫోన్ గెలాక్సీ ఎ26 5జీని మార్కెట్లోకి విడుదల చేసింది. ప్రీమియం గ్లాస్ బ్యాక్ సౌందర్యంతో పీచ్, మింట్, వైట్, బ్లాక్ అనే నాలుగు రంగుల్లో ఇవి అందుబాటులో ఉన్నాయి. ఎక్సినాస్ 1380 ప్రాసెసర్, 25 డబ్ల్యు ఫాస్ట్ ఛార్జింగ్, 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో రోజంతా పనిచేస్తుంది. రూ. 22,999 ప్రారంభ ధరతో అన్ని ఆన్లైన్ ప్లాట్ఫాంలు, శాంసంగ్ స్టోర్లు, దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రిటైల్ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం.

బస్సు పై వేలాడుతూ కళాశాలలకు విద్యార్థులు

## అంగన్వాడీ లో ఆకుకూరలు పంపిణి



తాళ్లపూడి, 26 మార్చి (మనం న్యూస్ )రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, స్వంత భవనం, ఖాళీ ప్రదేశం కలిగిన అంగన్వాడీ కేంద్రాల వద్ద స్వంతంగా పండించిన ఆకుకూరలు తో అంగన్వాడీ పిల్లకు భోజనం పెట్టాలన్నది నిబంధన. పెద్దేవం గ్రామంలో అంగన్వాడి 106,107,108 నెంబర్ కేంద్రాల్లో ఉన్న గర్భిణీలకు మరియు బాలింతలకు ఆర్గాన్ ద్వారా పండించిన ఆకు కూరలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మలకపల్లి ప్రభుత్వం హాస్పటల్ డాక్టర్ సి.హెచ్.వేద కుమారి మరియు కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తిగిరిపల్లి గోపి నాయకులు హనుమంతు, రాజేష్, అంగన్వాడి వర్కర్స్ పి.భాస్కరం, ఎం.కుమారి, డి.దయామణి తదితరులు పాల్గొన్నారు.

## 170 పైగా పట్టణాలకు అమేజాన్ ఫ్రెష్ నాణ్యమైన కిరాణా సరుకులు

గాంధీనగర్ మార్చ్ 26 మనం న్యూస్: అమేజాన్ ఫ్రెష్ యొక్క గణనీయమైన విస్తరణను అమేజాన్ ఇండియా ప్రకటించింది. దీని పూర్తి బాస్కెట్ కిరాణా సరుకుల సేవలు ఇప్పుడు దేశవ్యాప్తంగా170 నగరాలు, పట్టణాలలో విస్తరించాయి. ఈ విస్తరణ హెచ్2'24 వెర్సెస్ హెచ్2'23లో అమేజాన్ ఫ్రెష్ యొక్క ప్రభావితపరిచే 50 శాతం ఇయర్-ఓవర్-ఇయర్ వృద్ధి సమయంలోనే కలిగింది. అమేజాన్ డాట్ ఇన్ పై అత్యంత వృద్ధి చెందే శ్రేణులలో ఒకటిగా తన స్థానాన్ని బలపరిచింది. అమేజాన్ ఫ్రెష్ పండ్లు, కూరగాయలు, పాలు,బ్రెడ్, ఫ్రోజెన్ ఉత్పత్తులు, సౌందర్య వస్తువులు, బేబీ కేర్ అవసరాలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, పెట్ సరఫరాలు సహా వెట్, డ్రై కిరాణా సరుకుల విస్తృత శ్రేణిని అందిస్తోంది. ఈ సేవలు గొప్ప ఆదాలు, విస్తృత శ్రేణి ఎంపిక, నిర్దిష్టమైన సమయాలలో ఇంటి వద్ద డెలివరీలు చేసే సౌకర్యంతో నిరంతరంగా షాపింగ్ అనుభవాన్ని కేటాయించే లక్ష్యాన్ని కలిగి ఉన్నాయి.

## తాజుద్దీన్ బాబా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణి



హనుమాన్ జంక్షన్ : మార్చి 26 మనం న్యూస్ బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ లోని సయ్యద్ తాజ్ ఉద్దీన్ బాబా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సహకారాలతో హనుమాన్ జంక్షన్ లోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలోని మహాత్మాగాంధీ నగర్ లో పేద ప్రజలకు పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని 50 మందికి పైగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ అక్బర్ షరీఫ్ సూఫీ ,ట్రస్ట్ సభ్యులు ,రహీం ఇబ్రహీం, మరియు మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు,

## ఉద్యోగులను అభినందించిన ఆర్టీసి వైస్ చైర్మన్ ద్వారకా తిరుమల రావు



అమలాపురం మార్చి 26 మనం ప్రతినిధి ఏ.పీ.ఎస్.ఆర్.టి.సీ వారి క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ (సీ.సీ.యస్) రాష్ట్రవ్యాప్త సర్వసభ్య వార్షిక సమావేశం బుధవారం అమలాపురంలో ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశానికి ఆర్టీసి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మరియు క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ సి.హెచ్. ద్వారకాతిరుమల రావు హాజరైన సందర్భంలో సమావేశం అనంతరం ద్వారకా తిరుమల రావు మరియు జి.విజయ రత్నం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, విజయవాడ/జోన్/2 స్థానిక అమలాపురం డిపోను తనిఖీ చేసి గ్యారేజ్ నందు ఏర్పాటుచేసిన ఆదర్శ ఉద్యోగుల అభినందన సభలో పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతూ వీ.సీ అండ్ ఎం.డి ఉద్యోగులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలు మరియు ప్రమోషన్ల ప్రక్రియను కూడా వేగవంతం చేస్తున్నట్లు తెలియజేశారు. అమలాపురం డిపో గ్యారేజ్ అన్ని పెరామీటర్లలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను టార్గెట్లను సాధించినందుకు ప్రత్యేకంగా గ్యారేజీ సిబ్బందిని అభినందించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ రత్నం మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్, ప్రయాగ్ రాజ్ నందు జరిగిన మహా కుంభమేళాకు అమలాపురం డిపో నుంచి స్పెషల్ బస్సులను ఆపరేట్ చేసి ఆర్టీసీ కీర్తిని ఇతర రాష్ట్రాలకు కూడా చేరవేసినందుకు ప్రత్యేకంగా అభినందించారు. కుంభమేళా డ్రైవర్లను, గ్యారేజ్, ట్రాఫిక్ ఉత్తమ ఉద్యోగులను ప్రశంసా పత్రాలతో అభినందించారు. కోనసీమ , కాకినాడ జిల్లాల నుంచి కుంభమేళా యాత్రకు సుమారు 45 స్పెషల్ యాత్ర బస్సులు పంపించినందుకు డి.పి.టి.ఓ ఎం. శ్రీనివాసరావు ని ప్రత్యేకంగా అభినందించారు. సమావేశం అనంతరం గ్యారేజ్ ఆవరణలో ద్వారక తిరుమల రావు మామిడి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణమూర్తి, ట్రాఫిక్ గ్యారేజ్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థినికి 15,000 వేల రూపాయలు ఇచ్చి ఆదుకున్న మానవత




హనుమాన్ జంక్షన్ బీ మార్చి 26 మనం న్యూస్ మానవతా హనుమాన్ జంక్షన్ వారిచే నర్సింగ్ విద్యార్థినికి 15,116 రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. ఏలూరు రోడ్ లోని మానవతా కార్యాలయంలో అప్పనవీడు కు చెందిన నెరుసు పవన్ కుమార్ కుమార్తె మౌనిక కృష్ణవేణి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ నరసరావుపేటలో రెండవ సంవత్సరం చదువుతుది. ఈ విద్యార్థినికి మానవతా నుండి 5,000 రూపాయలు, భీమవరం రిటైర్డ్ హెడ్మాస్టర్ నేతి హరగోపాల్ భార్య సుబ్బలక్ష్మి జ్ఞాపకార్థం 10,116 రూపాయలు అందించారు.మొత్తం 15,116 విద్యార్థినికి ఫీజు నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, గూడపాటి జయ రామచంద్రరావు, పాబోలు గణేష్ బాబు, ఘంటా ఇందిరాదేవి, సత్యన్నారాయణ, వేగిరెడ్డి సూర్యనారాయణ, వడ్డి రాజేశ్వరరావు, రేవిణిశెట్టి సూర్యనారాయణ, కూరెళ్ల సుబ్బాచారి తదితరులు పాల్గొన్నారు,

## పరమ పవిత్రం రంజాన్ మాసం జమాఅతే ఇస్లామీ హింద్ ప్రెసిడెంట్ షేక్ నజీర్





హనుమాన్ జంక్షన్ : మార్చి 26. మనం న్యూస్ ముస్లిం సోదరులు పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ఉదయం నుంచి సాయంత్రం వరకూ కఠోర ఉపవాస దీక్ష చేసి నమాజ్ అనంతరం ఉపవాసాలను విరమిస్తారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మసీదు వద్ద ముస్లిం సోదరులకు అయేషా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా జరిగిన సభకు జమాఅతే ఇస్లామీ హింద్ ప్రెసిడెంట్ షేక్ నసీర్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్ పి టి సి సభ్యులు సుంకర సుభాష్ చంద్ర బోస్, లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు,సీనియర్ సిటీజన్ అక్కినేని రాఘవేంద్రరావు, జమా అతే ఇస్లామీ హింద్ ప్రభోదకులు మహమ్మద్ జాహిర్,అబ్దుల్ కరీం, మసీదు గురువు అబు నసర్ తదితరులు పాల్గొని హిందూ ముస్లిం బాయి బాయి అంటూ తమ సందేశాలను అందించి జమా అతే ఇస్లామీ హింద్ ఈ ప్రాంతంలో చేస్తున్న సామాజిక సేవలను రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు, వందలాదిమంది హిందూ కుటుంబ సభ్యులు ముస్లిం మహిళలు,సోదరులు ఈ విందులో పాల్గొన్నారు,

# ఇంటర్ విద్యలో తెలుగు భాషకు ప్రాధాన్యత ఇవ్వాలి

- **ద్వితీయ భాష గా తెలుగు కంపల్సరీ సబ్జెక్టుగా చేయాలి !**
- **టీచర్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి కి తెలుగు అధ్యాపకులు వినతి పత్రం**



అమలాపురం మార్చి 26 మనం ప్రతినిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరుగుతున్న స్పాట్ వాల్యూవేషన్ క్యాంపుకు విచ్చేసిన టీచర్స్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి కి అధ్యాపకులు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా కృతజ్ఞతా పూర్వకంగా విచ్చేసిన గోపి మూర్తి కాంట్రాక్ట్ అధ్యాపకులను పర్మినెంట్ చేసే విధంగాను రెగ్యులర్ అధ్యాపకులకు సిపిఎస్ రద్దు డిఎల్ ప్రమోషన్లకు కృషి చేస్తున్నట్లు తెలిపారు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు ప్రభుత్వపరమైన గుర్తింపు కార్డులు పి.ఎఫ్ కటింగ్ తదితర అంశాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వనుము సోమశేఖర రావు, ఏ. సి .ఓ. ఎం. రామారావు, ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, అడబాల శ్రీనివాస్, జే.ఎల్. అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వర్రెడ్డి, జనరల్ సెక్రెటరీ అంబేద్కర్ కోశాధికారి పి. రమేష్, కాంటాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు దడాల శ్రీనివాస్, మంగం శ్రీనివాసరావు ,గంగాధర్, రాజబాబు, ప్రభాకర్ రావు ,ఉమా ప్రైవేట్ కళాశాల అధ్యాపకుల సంఘం నాయకులు , సీనియర్ తెలుగు అధ్యాపకులు నల్లా నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు ఇంటర్ విద్యలో తెలుగు భాషకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంటర్ విద్యలో ద్వితీయ భాషగా తెలుగు సబ్జెక్టు కొనసాగుతుండగా ఇటీవల తెలుగు సబ్జెక్టును ఐచ్ఛిక సబ్జెక్టుగా మార్పు చేయడం సమంజసం కాదని, తెలుగు ద్వితీయ భాష గా కంపల్సరీ సబ్జెక్టుగా ఉంచాలని తెలుగు నుఐచ్ఛిక సబ్జెక్టుగా చేసేఈ ఆలోచనను విర మించు కొన్నె విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని తెలుగు అధ్యాపకులు ఎమ్మెల్సీ గోపి మూర్తిని కోరారు.. ఈ సమస్యపై ఆయనకు తెలుగు అధ్యా పకు లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోపి మూర్తి మాట్లాడుతూ తప్పనిసరిగా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారిలో నాగేశ్వర్ రెడ్డి, ప్రభాకర రావు, దడాల శ్రీనివాస్, మంగం శ్రీనివాసరావు,, రాజబాబు, గంగాధరం, నల్లా నరసింహమూర్తి, ఉన్నారు.

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం.

**బస్సు పై వేలాడుతూ కళాశాలలకు విద్యార్థులు**



యు. కొత్తపల్లి మార్చి 26 (మనం న్యూస్) విద్యార్థులు కాకినాడ కళాశాలలకు చేరుకోవాలంటే భయం గుప్పెట్లో ప్రయాణాలు సాగించవలసి వస్తుంది తుని నుండి వయా అదిరిపేట, ఉప్పాడ మీదగా కాకినాడ వెళ్లే ఆర్టీసీ బస్సు ఉదయం సమయాలలో ఖాళీ లేకపోవడంతో విద్యార్థులతో పాటు, ఉద్యోగస్తులు ఇతర పనుల నిమిత్తం వెళ్లేవారు నాన్న ఇబ్బందులు పడుతున్నారు జిల్లా కేంద్రమైన కాకినాడకు చేరుకోవాలంటే విద్యార్థులు, ఉద్యోగస్తులు నెలసరి సీజన్ టికెట్ ద్వారా కాకినాడ ప్రయాణిస్తూ ఉంటారు. ఉదయం 8 గంటల సమయానికి తుని నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు అమీనాబాద్ వచ్చేసరికి కిక్కిరిసిపోతుందని . అయినప్పటికీ అక్కడ విద్యార్థులు కళాశాలకు సమయానికి వెళ్లాల్సి పరిస్థితి ఉండడంతో తప్పని పరిస్థితుల్లో బస్సు లో అమీనాబాద్, ఉప్పాడ విద్యార్థులు వేలాడుతూ గమ్యం చేరుకోవడానికి ప్రయాణం సాగించవలసి వస్తుందని పలువురు విద్యార్థులు తెలిపారు. మరి కొంతమంది విద్యార్థులు బస్సు కాళీ లేకపోవడంతో నెలసరి సీజన్ టిక్కెట్టు ఉన్న అదనపు ఖర్చు చేసి ఆటోలలో ప్రయాణించవలసి వస్తుందని వాపోతున్నారు. నిత్యం ఉదయం సమయాలలో రెండు బస్సులకు సరిపడాల్సిన ప్రయాణికులు ఒక్క బస్సులోనే ప్రయాణించే పరిస్థితి నెలకొందని తెలుపుతున్నారు వేలాడుతూ వెళ్తున్న బస్సును చూసిన ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. విద్యార్థులకు ప్రమాదాలు చోటు చేసుకోక ముందే ఆర్టీసీ యాజమాన్యం పట్టించుకుని మరొక ఆర్టీసీ బస్సు ఉదయం ఎనిమిది గంటల సమయానికి వెయ్యాలని విద్యార్థుల తల్లిదండ్రులు,వ్యాపారులు, ఉద్యోగస్తులు కోరుతున్నారు..

## అందుబాటులో మినుములు విత్తనాలు



కాట్రేనికోన మార్చి 26 మనం న్యూస్ కాట్రేనికోన మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాలలో మినుములు విత్తనాలు రకం వి బి ఎన్ -8 అందుబాటులో ఉంచడం జరిగిందని కాట్రేనికోన వ్యవసాయ శాఖ అధికారి కే ప్రవీణ్ బుధవారం తెలిపారు కేజీ విత్తనాలు రూ.140 /- కాగా రూ. 70/- ప్రభుత్వ%శీ% సబ్సిడీ ఇస్తుందని కావున వేసవి అపరాలు జల్లె రైతులు రైతు సేవకేంద్రం నందు పొందవచ్చునని తెలిపారు. పంట వేసిన తరవాత పంట నమోదు చేయును. అలాగే వ్యవసాయ యాంత్రీకరణ కింద బాటరీ స్ప్రేయర్లు 1000 రూపాయలు సబ్సిడీ కలదని అయన తెలిపారు

## విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ ద్వారా త్రాగునీరు



యు.కొత్తపల్లి మార్చి 26(మనం న్యూస్) ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ల ద్వారా త్రాగునీరు అందించినట్లు తెలిపారు బుధవారం ఓఎన్జిసి సహకారంతో ఎండపల్లి, కుతుకుడుమిల్లి, కొమరగిరి పాఠశాలల్లో 12 లక్షల వ్యయంతో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి జనసేన పిఠాపురం నియోజవర్గం ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ రావు, గోదావరి డెల్టా చైర్మన్ మురాల శెట్టి సునీల్ కుమార్ హాజరై ఆర్వో వాటర్ ప్లాంట్లను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఓఎన్జిసి వారు ఆర్వో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు శుద్ధి చేసిన త్రాగునీరు అందడం వల్ల అనారోగ్యాల బారిన పడకుండా విద్యార్థులను కాపాడవచ్చు అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు దాతలు ముందుకు రావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఓఎన్జిసి చీఫ్ జనరల్ మేనేజర్ ఆర్ఎస్ రామారావు, సురక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, గుండ్ర జగ్గారావు, మత్స అప్పాజీ, గుండ్ర కిషోర్, సూర్యా నిఖిల్ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులకు ప్రణాళిక సిద్ధం



తాళ్లపూడి, 26 మార్చి (మనం న్యూస్ )పంచ ప్రాధాన్యాలు పేరుతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో చేపట్టే వేసవి పనులకు ఉపాధి కల్పనా ప్రణాళికలు తయారు చేయటం కోసం మండలం లో ఎన్.ఆర్.జి.ఎస్ సిబ్బంది కి ఎంపీడీఓ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యన్గా ప్రతి కూలికి రోజు సగటు వేతనం కనిసం 290 రూపాయల వచ్చే విధంగా పనులు గుర్తించాలని, పశువులు నీటి తొట్టెల నిర్మాణం, ఫారమ్ పాండ్స్ నిర్మాణం, పంట కాలువల పూడిక తీయుట, సాగు నీటి చెరువుల పూడిక పనులకు ప్రాధాన్యత నివ్వాలని ఎంపీడీఓ టి.ఎన్.బి.రమణ , ఎన్.ఆర్.జి.ఎస్ ఏ.పి.ఓ రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలి



భీమవరం మార్చి 26 మనం న్యూస్ : యువత చిన్న మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని జిల్లా పరిశ్రమల శాఖ ప్రమోషనల్ ఆఫీసర్ శ్రీపతి సూచించారు. భీమవరం జెపి రోడ్డులో ఉన్న గణేష్ ఇసిఇ కంప్యూటర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ నందు బుధవారం ఎన్.ఐ ఎం.ఎస్.ఎం.ఈ మరియు జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మేథో సంపత్తి హక్కులు- ప్రభుత్వ పథకాలు, విధి విధానాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రోమోషనల్ ఆఫీసర్ శ్రీపతి మాట్లాడుతూ నిరుద్యోగ యువత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవటం ద్వారా పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపనకు క్రెడిట్ గ్యారంటీ లేకుండా రుణాలు పొంది విరివిగా పరిశ్రమల స్థాపనకు నాంది పలకాలని తెలిపారు. కార్యక్రమంలో 60 మందికి పైగా ఓత్సాహికులు పాల్గొన్నారు. ఎన్.ఐ ఎం.ఎస్.ఎం.ఈ కో ఆర్డినేటర్స్ గణేష్, వెంకట్, గణేష్ ఇసిఇ కంప్యూటర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ కోయ రవిచంద్ర, సుచిత్ర, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోయ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ పగడాల మృతిపై ప్రభుత్వం విచారణ జరపాలి



భీమవరం మార్చి 26 మనం న్యూస్ :రాజమండ్రిలోని కొంతమూరు - దివాన్ చెరువు మధ్యలో అంతర్జాతీయ క్రైస్తవ దైవజనుడు ప్రవీణ్ పగడాల అనుమానస్పదంగా మృతి చెందటంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని దళిత ఐక్యవేదిక డిమాండ్ చేసింది. బుధవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించింది. పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం పై కొన్ని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని కొంతకాలంగా ఆయనను చంపేస్తామని కొన్ని శక్తులు బెదిరింపు చర్యలకు పాల్పడడం జరిగిందని వాటినన్నింటిపై ప్రత్యేక విచారణ చెయ్యాలని. ఇటీవల కాలంలో కొంతమంది క్రైస్తవులపై కవ్వింపు చర్యలు పాల్పడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు గంటా సుందర కుమార్ కోరారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న క్రైస్తవ దైవజనులకు రక్షణ కల్పించాలని,క్రైస్తవ సంస్థలను కాపాడాలని కోరారు.

## వేలేరు అమ్మా నిలయంలో వైభవంగా జరిగిన వార్షికోత్సవం



హనుమాన్ జంక్షన్ : మార్చి 26 మనం న్యూస్ బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో నిర్వహించబడుతున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాసియ విద్యాలయ లో బుధవారం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ పిసి ఫణి దుర్గాటి హాజరయ్యారు. బాపులపాడు మండల విద్యా శాఖధికారి రాంబాల సింగ్, జెడ్పిటిసి మాజీ సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్, స్థలదాత రాధాకృష్ణ , ఎంఐఎస్ కోఆర్డినేటర్ అబ్దుల్ సుభాన్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు అక్కినేని రాఘవేంద్రరావు, ఐ ఇ డి కోఆర్డినేటర్ రాంబాబు, వార్డెన్ డి సునీత , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు, 2012 సంవత్సరము నుండి పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు హాజరయ్యారు, విద్యార్థులతో మాట్లాడి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు,

మనం

గురువారం 27 - 03 - 2025

# గ్రామసభలు నిర్వహణ



కాట్రేనికోన మార్చి 26 మనం న్యూస్ మండల పరిధిలోని పల్లంకుర్రు, కంది కుప్ప, బ్రహ్మ సమేద్యం పంచాయితీ నందు బుధవారం సర్పంచ్ లు నాతి అలివేణి, చలగల వెంకట లక్ష్మి, మల్లాడి ఏడు కొండలు అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు . కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ భూముల వివరాలు పంచాయతీ లలో ప్రదర్శించిన అంశాలను అమోదిం చారు కార్యక్రమంలో తాసిల్దార్ సునీల్ కుమార్, వ్యవసాయ అధికారి ప్రవీణ్, ఎఫ్ డి ఓ గోపాలకృష్ణ, ఇరిగేషన్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు . గురువారం మిగిలిన పంచాయతీ లలో గ్రామ సభలు నిర్వహించనున్నారు

# ఉగాది పురస్కారానికి యువ కవి ఎంపిక



కాట్రేనికోన మార్చి 26 మనం న్యూస్ ఈ నెల 30న ఉగాదిని పురస్కరించుకుని ఫోటోగ్రఫి అకాడమీ ఆఫ్ ఇండియా,జి. ఆర్. కె.పోలవరపు సాంస్కృతిక సమితి వారు తెలుగు సాహిత్యంలో విశేష కృషి చేస్తున్న వారికిగాను దీపం ఉగాది పురస్కారాలు అందించనున్నారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం లక్ష్మి వాడ గ్రామానికి చెందిన యువ కవి ఎలిపే మధు ఎంపికయ్యారు. ఈ నెల 30న విజయవాడలో జరిగే ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత శ్రీ.పెనుగొండ లక్ష్మి నారాయణ చేతుల మీదుగా మధు ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

# జనసేన టిడిపి మధ్య రగడ





గొల్లప్రోలు మార్చి26. మనం న్యూస్. గొల్లప్రోలు మండలం చెందుర్తిలో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి వెళ్ళిన జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావును స్థానిక టిడిపి కార్యకర్తలు అడ్డగించారు వివరాల్లోకి వెళితే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం స్థానం పొత్తులో భాగంగా జనసేనకు కేటాయిస్తే టిడిపి కార్యకర్తలు వర్మ చెప్పాడని పవన్ కళ్యాణ్ కి ఓట్లు వేశామంటూ ఇంచార్జ్ మర్రెడ్డిని ప్రశ్నించారు దీనిలో భాగంగా జనసేనటిడిపి కార్యకర్తల మధ్య వాగ్వాదంఒకరిపైఒకరుతోపులాటకు దారి తీసింది అనంతరం గ్రామ పెద్దలు ఇరువర్గాల కార్యకర్తలను ఎవరో రాజకీయ నాయకుల కోసం మనలో మనం విభేదాలు రేకెత్తించుకోవడం ఎందుకని సమస్యను అక్కడికక్కడ నిరోధించినట్లుగా సమాచారం తదుపరి పిఠాపురం ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు కార్యక్రమం మధ్యలోనే వెనుతిరిగి వెళ్లార ని.చందుర్తిలోస్థానికులు వివరించారు కార్యకర్తలమధ్య వర్గపోరుకుకారణం చందుర్తిలో టిడిపి నుండి జనసేనకి వలసనేతలే కారణమని తెలిపారు.

# ఆస్తి పన్ను బకాయిల వడ్డీ రాయితీ 50% కి మరో 5రోజులే గడువు త్వర పడండి

**సద్వినియోగం చేసుకోవాలి**

**మున్సిపల్ కమిషనర్ విజయ సారథి**



పాలకొల్లు, మార్చి 26,మనం ప్రతినిధి :ఆస్తి పన్ను బకాయిల వడ్డీ రాయితీ 50% కి మరో 5రోజులే గడువు మిగిలి ఉందని,త్వరపడి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని మున్సిపల్ కమిషనర్ బి విజయ సారథి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.పాలకొల్లు పురపాలక సంఘ పరిధిలో 2024- 25 సంవత్సరానికి గాను ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలపై ఉన్న వడ్డీ పై 50%రాయితీ ఈ నెలాఖరు లోపుగా చెల్లించిన వారికి ఇస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి విజయ సారది తెలిపారు. సెలవు రోజుల్లో కూడా మున్సిపల్ కార్యాలయాల్లోనూ, సచివాలయం కార్యాలయం ల లో ను చెల్లించుకోవచ్చని తెలిపారు. ఈ నెల 31 వ తేదీ రాత్రి 12 గంటల కే ఈ అవకాశం ఉందని తెలిపారు.కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విజయ సారథి కోరారు.

# నేడు కాట్రేనికోన ఎంపీపీ ఎన్నిక




కాట్రేనికోన మార్చి 26 మనం న్యూస్ : రాష్ట్ర ఎన్నికల సంఘం విజయవాడ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం కాట్రేనికోన మండల ప్రజా పరిషత్ నకు అధ్యక్షురాలు పదవి కొరకు 27 వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ పదవికి ఎంపీటీసీ సభ్యులు చే ఎన్నిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాట్రేనికోన ఎంపీడీఓ ఎస్ వెంకట చలం తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నిక ల అధికారి చే నియమించబడిన ప్రెసిడింగ్ అధికారి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కే వెంకట రావు సమక్షంలో ఈ ఎన్నిక జరుగుతుందని అయన తెలిపారు. ఎంపీపీ గా పనిచేసిన పాలేపు లక్ష్మి అనారోగ్యం తో మృతి చెండటం తో ఎన్నిక జరగనుంది

# ఆప్కో చేనేత వస్త్రాల పై ప్రత్యేక ఆఫర్లు

**ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకుని 30 నుంచి 45 శాతం వరకు డిస్కౌంట్**

**బి హరి ప్రసాద రావు**

రాజమండ్రి మార్చి 26 మనం ప్రతినిధి ఉగాది మరియు రంజాన్ పండుగలను పురస్కరించుకొని అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం సరి కొత్త వస్త్రాలపై 30% డిస్కౌంట్ మరియు ఎంపిక చేసిన చేనేత వస్త్రాలపై 45% డిస్కౌంట్ ను ఇస్తున్నట్లు ఆప్కో రాజమండ్రి మండల వాణిజ్య అధికారి బి . హరి ప్రసాద రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా లోని అన్ని ఆప్కో విక్రయ శాలలలో అనగా లాలాచెరువు రాజమండ్రి, జండాపంజా రోడ్ రాజమండ్రి, కోటగుమ్మం రాజమండ్రి, గోకవరం బస్టాండ్ శివజ్యోతి థియేటర్ వద్ద రాజమండ్రి పట్టణాలలో గల ఆప్కో విక్రయ శాలలలో పై ఆఫర్ లు అందించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా ప్రజలందరూ ఆప్కో విక్రయ శాలలు సందర్శించి తమకు కావలసిన రాజమండ్రి, బందరు,వెంకటగిరి, మాధవరం, చీరాల, ఉప్పాడ చీరలు, షర్టింగ్, దోవతులు, దుప్పట్లు, లుంగీలు, టవల్స్ మొదలగు చేనేత వస్త్రాలు కొనుగోలుచేసి చేనేత వస్త్ర పరిశ్రమను ప్రోత్సహించి చేనేత కార్మికులను ఆదరించగలరని తెలియచేసారు. చేనేత కార్మికులనీ ప్రోత్సహించాలని కోరారు.

# పారదర్శకంగా వృత్తి పన్ను వసూళ్లు

- కార్పొరేషన్ పరిధిలో ఏప్రిల్ 1 నుంచి వాణిజ్య పన్నుల శాఖ ద్వారా వృత్తి పన్ను వసూలు
- రాష్ట్ర పన్నుల జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్



విజయవాడ మార్చ్ 26 మనం బ్యూరో వృత్తి పన్ను వసూళ్లను సరళీకృతం చేసి మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందని విజయవాడ 1, 2 డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.వాణిజ్య పన్నుల శాఖ ద్వారా వృత్తి పన్నుదారుల నుంచి పన్నుల వసూలును పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వృత్తి పన్ను వసూలు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య పన్నుల శాఖకు అప్పగించడం జరిగిందని వెల్లడించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వృత్తి పన్ను వసూళ్లను వాణిజ్య పన్నుల శాఖకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.63 జారీచేసిందని, ఇది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందన్నారు.వివిధ వర్గాలకు చెందిన వేతన జీవులు, వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు వారికి నిర్దేశించిన రేట్ల ప్రకారం వృత్తి పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. దుకాణ యజమానులు, రూ. 10 లక్షల కంటే అధిక వార్షిక టర్నోవర్ ఉన్న జీఎస్టీ పన్ను చెల్లింపుదారులు వృత్తి పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు నెలకు రూ. 15 వేల కంటే ఎక్కువ జీతం చెల్లిస్తున్న యజమానులు ఉద్యోగుల తరఫున ప్రభుత్వానికి వృత్తి పన్ను చెల్లించాలని ఆయన వివరించారు. 2025, మార్చి పన్ను కాలానికి (2025, ఏప్రిల్‌లో దాఖలు చేయాల్సిన) నెలవారీ ప్రొఫెషనల్ ట్యాక్స్ రిటర్న్‌ను వెబ్‌సైట్లో లాగిన్ అయి దాఖలు చేయాలని జాయింట్ కమిషనర్ ప్రశాంత్ కుమార్ తెలిపారు.

# ఈ నెల 28లోగా ఫేజ్-2 వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి

**- జిల్లా ఎస్సీ సంక్షేమం, సాధికారత అధికారి కె.శ్రీనివాస శిరోమణి**

విజయవాడ మార్చి 26 మనం బ్యూరోఉచిత డీఎస్సీ కోచింగ్‌కు షార్ట్‌లిస్ట్ చేయబడిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల జాబితా పోర్టల్‌లో ఉందని, జాబితాలోని అభ్యర్థులు ఈ నెల 28వ తేదీలోగా ఫేజ్-2 వెబ్ ఆప్షన్ సర్వీస్ ద్వారా ఎంప్యానెల్డ్ కోచింగ్ సంస్థలకు తమ ప్రాధాన్యతలు ఇవ్వాలని జిల్లా ఎస్సీ సంక్షేమం, సాధికారత అధికారి కె. శ్రీనివాస శిరోమణి బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ద్వారా అభ్యర్థులు అన్ని కోచింగ్ సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ దశలో ఫేజ్-1 వెబ్ ఆప్షన్లను సవరించేందుకు వీలవదని తెలిపారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**కార్ ట్రావెల్స్ యజమాని షేక్ హన్ను**

**1500 మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు**



నందిగామ మార్చి 26 మనం న్యూస్ నందిగామ పట్టణం విజయ టాకీస్ రోడ్డులో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష ఉండే ముస్లిం సోదరుల కోసం భారీ ఇఫ్తార్ విందును కార్ ట్రావెల్స్ యజమాని షేక్ హన్ను ఏర్పాటు చేశారు.రంజాన్ మాసం అంతా ముస్లిం సోదరులు ఉపవాసం భక్తిశ్రద్ధలతో నమాజ్ ను ఆచరిస్తారు.ఈ సందర్భంగా కార్ ట్రావెల్స్ యజమాని షేక్ హన్ను మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ రంజాన్ పండుగ ప్రజల జీవితాలలో సుఖసంతోషాన్ని నింపాలని ఆ అల్లాను కోరుకున్నట్టు తెలిపారు. మూడు సంవత్సరాల నుంచి ఇఫ్తార్ విందుని ఏర్పాటు చేస్తున్నానని కులమత బేధం లేకుండా ఇఫ్తార్ ఇందులో అందరూ పాల్గొనాలని కోరాను. ఈ ఇఫ్తార్ విందు సోదర భావాన్ని పెంపొందిస్తాయని, ముస్లిం సోదరులు చేసే కఠిన ఉపవాసాలు ఫలించాలని ఆ అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వచ్చే సంవత్సరం కూడా భారీ ఇఫ్తార్ విందు ఇచ్చేందుకు అల్లా కృప చూపాలని కోరారు. ఇఫ్తార్ విందులో మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ మస్తాన్. హన్ను .నాగుల్ మీరా రసూల్ కృష్ణ రఫీ 11వ వార్డు యువత పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# విజయవాడలో రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్

**ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు**

**రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు రూ. 75 లక్షల ఖర్చు**



విజయవాడ మార్చ్ 26 మనం బ్యూరో విజయవాడలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఇఫ్తార్ నిర్వహణకు ప్రణాళికాబద్ధమైన, పటిష్టమైన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.బుధవారం ఇఫ్తార్ వేదిక ఏ ప్లస్ కన్వెన్షన్ వద్ద మైనారిటీ సంక్షేమ శాఖ సీఈఓ శ్రీధర్ , ఎన్టీఆర్ కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులతో రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు సంబంధించి ఏర్పాట్ల విషయంపై మంత్రి ఫరూక్ సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని,ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల చేయడం కూడా జరిగిందని పేర్కొన్నారు.ఈనెల 27వ తేదీన గురువారం విజయవాడలో ఎంజీ రోడ్డులో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ ని అధికార యంత్రాంగం, అన్ని ముఖ్య శాఖల సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగి ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి ఇఫ్తార్ కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని మంత్రి ఫరూక్ వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కూడా జిల్లా స్థాయి ఇఫ్తార్ ఏర్పాట్లు సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఏర్పాట్లకు జిల్లాలకు నిధులను కేటాయించి విడుదల చేయడం జరిగిందన్నారు. మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ముస్లిం మైనార్టీల కు సంబంధించి గత ప్రభుత్వం నిలిపివేసిన ఇమాములు, మౌజన్ల గౌరవ వేతనంను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. క్రిస్టియన్ మైనార్టీలకు సంబంధించి కూడా పాస్టర్ల వేతనాలకు ప్రభుత్వం ఇటీవల నిధులు విడుదల చేసిందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో రాష్ట్ర స్థాయి ఇఫ్తార్ తో పాటు అన్ని జిల్లాల్లో నిర్వహించే ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఉన్నత స్థాయి నుంచి క్షేత్రస్థాయిలోని సిబ్బంది వరకు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ సూచించారు

# కలెక్టర్లు పోటీతత్వంతో పనిచేయాలి

**సృజనాత్మక ఆలోచనలు చేయండి**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు**



విజయవాడ మార్చ్ 26 మనం బ్యూరో జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ప్రతి కలెక్టర్ ఇతరులతో పోటీ పడి పనిచేయాలని, సృజనాత్మకంగా ఆలోచించి పాలన సాగించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. జోన్-4లోని ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు సమర్పించిన నివేదికపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. వచ్చే సమావేశం నాటికి కలెక్టర్ల పనితీరులో మార్పు రావాలని సూచించారు. వృద్ధి రేటు సాధించడంతోపాటు తలసరి ఆదాయం పెంచుకునేందుకు ఏం చేయాలనే విషయాలను కలెక్టర్లు సూచించాలని సీఎం చెప్పారు. ముఖ్యంగా పాడి పరిశ్రమతోపాటు ఉద్యానవన పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలన్నారు. రాయలసీమను హార్టీకల్చరల్ హబ్ గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. పాడి ద్వారా రైతులకు ఉపాధి కల్పించాలని, ప్రతి పాడి రైతుకు కనీసం రెండు పశువులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పాడి పశువుల మేతకు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను వాడుకోవాలని సూచించారు.కరువు వచ్చినా పాడి రైతుల ఉపాధికి ఢోకా ఉండదని, పాడి వృద్ధి చెందితే కూలీలకు ఉపాధి కూడా లభిస్తుందని సీఎం వివరించారు.

**తిరుపతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్**

తిరుపతిలో ఏర్పాటు చేయనున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు త్వరితగతిన భూమి, భవనాలను సేకరించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ కేంద్రాల ద్వారా వృత్తి నిపుణులను తయారు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని ఉన్న ప్రధాన విద్యాలయాలు, వర్సిటీలను నోడల్ కేంద్రాలుగా వినియోగించుకోవాలని సూచించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్స్ ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవసరమైన వృత్తి నిపుణులను తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ కల్పించుకుని జపాన్, జర్మనీ దేశాల్లో హెూమ్ కేర్ నర్సులకు శిక్షణ ఇస్తున్నామని సీఎం చంద్రబాబుకు వివరించారు.

**175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించాలి**

రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పనకు ప్రతి నెలా క్రమం తప్పకుండా జాబ్ మేళాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. 175 నియోజకవర్గాల్లోనూ తప్పనిసరిగా జాబ్ మేళాలు నిర్వహించాలని, మూడు నెలల తర్వాత జరిగే కలెక్టర్ల సమావేశంలో దీనిపై పురోగతి చెప్పాలని సీఎం కలెక్టర్లకు సూచించారు. ప్రైవేటు కంపెనీలు, సంస్థల్లో ఉద్యోగాల కోసం యువతకు ఆన్ లైన్, ఆఫ్ లైన్ శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**మచ్చలేని మామిడితో రైతులకు ఆదాయం**

ఉద్యాన పంటలకు కేంద్రమైన రాయలసీమలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అన్నమయ్య జిల్లాలో మామిడి పండ్లకు కవర్లు కట్టడం వల్ల మంచి దిగుబడి రావడంతోపాటు రైతులకు లాభాలు వస్తున్నాయని ఆ జిల్లా కలెక్టర్ ప్రస్తావించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. మచ్చలేని మామిడి పండ్ల వల్ల రైతులు అధిక ఆదాయం సంపాదిస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని, రైతులకు సబ్సిడీపై కవర్లను అందజేయాలని సూచించారు. ఎకరా తోటలో మామిడి రైతులకు కవర్లు పంపిణీకి సుమారు రూ.24 వేల ఖర్చు అవుతుందని అధికారులు వివరించగా, 50 శాతం రాయితీ ఇవ్వాలని అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు.

**తొమ్మిది నెలల్లో ఎలా ఉందంటే..**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత జోన్-4 పరిధిలోకి వచ్చిన జిల్లాల వృద్ధి రేటుపై సమీక్షించారు. జోన్-4లోని ఐదు జిల్లాల్లో ప్రకాశం జిల్లా వెనకబడిందని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. రాష్ట్ర వృద్ధి రేటు 12.02 కన్నా ప్రకాశం జిల్లా వెనకబడిందని, ఆ జిల్లా వృద్ధి రేటు గత తొమ్మిది నెలల్లో కేవలం 10.46 శాతంగా ఉందని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ జోన్ లో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వృద్ధి రేటు బాగుందని ప్రశంసించారు. ఆ జిల్లా 14.45 శాతం వృద్ధి సాధించగా, అన్నమయ్య జిల్లా 13.22 శాతం ఆ తర్వాత చిత్తూరు, తిరుపతి జిల్లాలు నిలిచాయని చెప్పారు.

**జిల్లాల్లో ప్రధాన సమస్యల పరిష్కారానికి హామీ**

కలెక్టర్ల సదస్సులో ఆయా జిల్లాల కలెక్టర్లు సమర్పించిన ప్రతిపాదనలపై సీఎం సానుకూలంగా స్పందించారు. ప్రకాశం జిల్లాకు సాగునీరు అందించే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి సురక్షిత మంచినీటిని పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఒంగోలులో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా నెల్లూరు జిల్లాలోని కోవూరు షుగర్ ఫ్యాక్టరీపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. చిత్తూరు జిల్లాకు ప్రధాన సమస్యగా మారిన కోతులు, ఏనుగుల సమస్యను నివారించేలా పనిచేస్తామన్నారు. కోతులకు కుటుంబ నియంత్రణ ఇంజక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని పలమనేరు నియోజకవర్గానికి గండికోట నుంచి మంచినీటిని సరఫరా చేస్తామన్నారు. ఏడు సాగునీటి పథకాలను పూర్తి చేస్తామని తెలిపారు.

**చిత్తూరులో మ్యాంగో బోర్డు**

రాయలసీమలోని మామిడి పంటలను దృష్టిలో పెట్టుకుని చిత్తూరు జిల్లాలో మామిడి బోర్డు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. అదేవిధంగా కుప్పంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎం సూచించారు. తిరుపతికి మంచినీటి సమస్య పరిష్కరించేలా మల్లెమడుగు, బాలాజీ రిజర్వాయర్లను నిర్మిస్తామని చెప్పారు.

**డివైన్ ప్లేస్ గా తిరుపతి**

తిరుపతిని డివైన్ డెస్టినేషన్ గా మార్చాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆధ్యాత్మికంగా తిరుపతికి ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా చాలా మంది తిరుపతిలో స్థిరపడాలని చూస్తున్నారని, అందుకోసం తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. తిరుపతిలో కల్యాణమండపాలు, హెూటల్లు నిర్మించాలని సీఎం సూచించారు.